డిసెంబర్ 23
వైకుంఠ ఏకాదశి

సంపుటి 2 సంచిక 4 | డిసెంబర్ 2023

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం ఆధ్యాత్మిక మాస పత్రిక



## నివారణోపాయములు

అనారోగ్య సమస్యలతో
బాధపడే వారికి తరుణోపాయం

## గురువాణి

కొత్త సంవత్సరం కోటిఆశలు

## శ్రీవిద్యా మందిరాలు

కాలభైరవ స్వామి మందిరం

## శ్రీవిద్యా సాధన

ప్రాణ ప్రతిష్ఠ 2వ భాగము

ఈ డిసెంబర్ నుంచి హిందీలోనూ శ్రీవిద్య తరగతులు ప్రారంభం కానున్నాయి



# విష్ణు ధ్యానం

క్షీరోదన్వత్ప్రదేశే శుచిమణి విలసత్ సైకతే మౌక్తికానాం
మాలాక్లప్తాసనస్థః స్ఫటికమణి నిభైః, మౌక్తికైః మండితాంగః|
శుభ్రైరభ్రైరదభ్రైః ఉపరి విరచితైః ముక్తపీయూషవర్షైః|
ఆనందీ నః పునీయాత్ అరినళిన గదా శంఖపాణిః ముకుందః||

భూఃపాదౌ యస్యనాభిః వియదసురనిలః చంద్రసూర్యౌచనేత్రే|
కర్ణావాసాశ్శిరోద్యౌః ముఖమపి దహనో యస్యవాస్తేయమబ్ధిః|
అన్తస్థం యస్యవిశ్వం సురనర ఖగగో భోగి గంధర్వ దైత్యైః
చిత్రం రం రమ్యతే తం త్రిభువనవపుషం విష్ణుమీశం నమామి|

ఓం నమో భగవతే వాసుదేవాయ

# గురువాణి

విషయ సూచిక

**గురువాణి ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి -2 సంచిక - 4, డిసెంబర్ 2023,
31 పేజీలు

**గురువాణి** డిజిటల్ తెలుగు మాస పత్రిక, శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్ వారిచే ముద్రించబడినది.

గురువాణి సమాచార పత్రికను అందరికీ షేర్ చేయడం, యూ ట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్ పేజి లలో చేరడం ద్వారా పీఠం యొక్క కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

Subscribe Newsletter | Follow on Facebook | Subscribe YouTube

©Srividya Learning Centre

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
#69, 6th Cross Street, Girinagar Phase I,
Bengaluru, K A 560085, India.

srimeru999@gmail.com

+91 8088256632

www.srimeru.org

**ఈ సంచికలో** — **పేజీ**

**కవర్ పేజీ చిత్రము**
శ్రీ మహా విష్ణువు

**ధ్యానం**
విష్ణు ధ్యానం 02

**గురువాణి**
సవ్యపథం 04

**అంతరార్థము**
శ్రీ దేవి ఖడ్గమాల ( 5వ భాగము) 07

**శ్రీ విద్యా జ్ఞాన పీఠము సమాచారం** 10

**శ్రీవిద్యా సాధన**
ప్రాణ ప్రతిష్ఠ 2వ భాగము 13

**శ్రీవిద్యా మందిరాలు**
కాలభైరవ స్వామి మందిరం 16

**నివారణోపాయములు**
అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి తరుణోపాయం 17

**ప్రశ్నలు – సమాధానములు**
పిల్లలకి పేర్లు పెట్టే విషయంలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి? 19

**సాధకుల అనుభవాలు** 21

**బాలల విభాగము** 23


**రాబోయే కార్యక్రమాలు / జరిగిన కార్యక్రమలు** 25

**కాల నిర్ణయ పట్టిక** 26

**చివరి పేజీ చిత్రము**
శ్రీ గురు దత్తాత్రేయ

# గురువాణి

గురూజీ సందేశము



# సవ్యపథం

## కొత్త సంవత్సరం కోటిఆశలు

శ్రీ మాత్రే నమః

కొన్ని రోజులలో కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది. కొంతమంది, “ఇది ఆంగ్ల సంవత్సాంది...మనం తెలుగు వారము. హింధూ ధర్మప్రకారం ఉగాది వేడుకను మాత్రమే జరుపుకుంటాము” అని అంటారు. కానీ ఈ సంవత్సరములో మనము చేసుకునే వేడుకల విషయాలను గమనిస్తే, ఎందుకోసం సంవత్సరాది అనే పేరుతో వేడుక చేసుకుంటున్నామో అర్థం అవుతుంది.

మనం బాగుపడటానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు ఎన్ని సారులు అయినా తీసుకోవచ్చు. ఎందుకంటే ఎప్పుడో తప్పితే మన జీవితంలో వెనక్కి తిరిగి చూడము. ఎంతసేపూ ఈ మాయలో పడి కొట్టుకుంటూ ఉంటాము. ఇలా ఆంగ్ల సంవత్సరాది... తెలుగు సంవత్సరాది... అని కొట్టుకోకుండా, ఏదో ఒక సంవత్సరాది అని సంతోషంగా ఉంటూ, మంచి నిర్ణయం తీసుకోవడానికి ఈ వేడుక ఒక వేదిక కావాలి.

పూజలో కూడా, ఒక పూజ పూర్తి అవగానే ప్రదక్షిణం చేస్తాము. “పాపోహం, పాప కర్మాణాం....” అని చదువుకుంటాము. “మంత్రహీనం, క్రియాహీనం, భక్తిహీనం, శ్రద్ధాహీనం....” అని చెప్పుకుంటాము.అంటే, మనలోని పాపలన్నీ కడిగివేయబడాలని అనుకుంటూ ఉంటాము. అలా అనుకోవడంలో తప్పు లేదు కానీ, దానికి తగిన ఏర్పాట్లు చేసుకుని శ్రద్ధగా ఆ లక్ష్యం దిశగా వెళ్ళాలి.

వెనక్కి తిరిగి చూసుకుని “నేను నా లక్ష్యం దిశగా వెళుతున్నానా? లేదా?” అని పరిశీలించుకోవాలి..

లక్ష్యం లేని జీవితం చుక్కాని లేని నావతో సమానం. ఎటు వెళుతుందో తెలియదు. ఇప్పుడు యువత కూడా ఇలాగే వ్యవహరిస్తున్నారు. ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోతున్న యువత, ఒక లక్ష్యము, ఆ లక్ష్యసాధన కోసం విశేష కృషి చేయడం అనే విషయాల మీద శ్రద్ధ పెట్టుకోవాలి. మన లక్ష్యాన్ని పునఃపరిశీలన చేసుకోవాలి.

“నేను ఏమి కావాలి? ఏమి చేయాలని అనునుకుంటున్నాను? ఆ దిశగా వెళ్ళుతున్నానా? లేక పక్కగా వెళ్తున్నానా?” అని పరిశీలించుకుంటూ ఉండాలి. “ఏ వయస్సులో నేను ఉన్నానో ఆ వయస్సుకి తగిన ధర్మాన్ని నెరవేరుస్తున్నానా?” అని చూసుకోవాలి. ఈ పరిశీలన కోసమే అనేక స్తోత్రాలు, మంత్రాలు, పూజా విధానాలు ఏర్పాటు చేయబడ్డాయి.

డిసెంబరు 31 రాత్రి , తారీఖు మారే వరకు వేడుక చేసుకుంటాము కదా! ఆ వేడుక సమయంలో ఒక లలితా సహస్రనామం, లేదా ఒక విష్ణు సహస్రనామం....ఇటువంటివి చదువుకుంటే, దాని వల్ల నా లక్ష్యం వైపు నా ప్రయాణం సాఫీగా సాగుతుంది.

కళ్ళు మూసుకుని నిశ్శబ్దంగా కూర్చున్నప్పుడు ఎవరో వచ్చి నన్ను రక్షించాలి నా జీవితం ఎవరి దయ వల్లనో బాగుపడాలి అని అనుకోకూడదు. “నా జీవితానికి ఆధిపత్యం నేనే వహిస్తాను” అనుకొని, గతంలో చేసినటువంటి దుష్కర్మలు అన్నీ గుర్తుకు తెచ్చుకుని “భగవంతుడా! నువ్వు ఎక్కడ ఉన్నావో తెలియదు. వచ్చే సంవత్సరంలో నాకు మంచి బుద్ధిని ప్రసాదించు!” అని వేడుకుంటూ ఈ నామాన్ని వినాలి. ఈ శబ్ద తరంగాలు పని చేసి, సన్మార్గాన్ని చూపిస్తాయి.

అయితే, సమస్య ఎక్కడ వస్తుంది అంటే, ఈ శబ్ద తరంగాలు వినే ప్రయత్నం మనం చేయటం లేదు. కేవలం “శ్రీ మాతా! శ్రీ మహరాజ్ఞీ! శ్రీ మత్సింహాసనేశ్వరీ!...” అని చదివేస్తూ ఉంటాము. మన జీవితాలు మారిపోవాలని చూసుకుంటాము. కాని చాలా ఆలస్యం అవుతుంది. ఇలా కాకుండా, నామాన్ని వింటూ కళ్ళు మూసుకుని ధ్యానం చేయండి.

“వచ్చే సంవత్సరం ఆంగ్ల సంవత్సరమా? లేక తెలుగు సంవత్సరమా? ” అనే తేడా దేవుళ్ళకు లేదు కదా! బ్రిటీష్ వాళ్ళని ఒకలాగా పాలించడం, భారతీయులను మరొక విధంగా పాలించడం ఉండదు కదా! మనుష్య జాతితో బాటు అన్ని క్రిమి కీటకాలు ,పక్షులు, జంతువులు అన్నింటినీ సృష్టించిన ఆ మహాతల్లికి ఆంగ్ల సంవత్సరాది తెలుగు సంవత్సరాది అన్న తేడా ఉండదు.

నిజం చెప్పాలంటే ప్రతీరోజూ వేడుక చేసుకోవాలి. ఉదయం లేవగానే,

- ఈ ఒక్క రోజు నేను సంతోషంగా ఉంటాను, ఈ ఒక్కరోజు నేను చాలా తృప్తిగా ఉంటాను.
- ఈ ఒక్క రోజు నేను ఎవరిపైనా కోపం చూపించను.
- ఈ ఒక్కరోజు కనీసం ఒక్కడికైనా నేను సహాయం చేస్తాను
- అని అనుకోవాలి.

“రేపు నాకు కొత్త రోజు, చాలా బాగుంటుంది. గ్యారంటీగా రేపు నేను లేస్తాను” అని మీరనుకుంటారు. కానీ నిద్రలోకి వెళ్ళిన తరువాత ఆవిడ సర్వర్ ఆఫ్ చేసేస్తే అంతా అయిపోయినట్లే కదా! అందుచేత ప్రొద్దున లేచాను -అంటే నాకు కొత్త జన్మే! అందువలన ప్రొద్దున లేవగానే “ఈ రోజు నేను ఏమి చేయాలి? ఇకముందు నేను ఎలా ఉండాలి?” అనే ధ్రువీకరణలు చేసుకోవాలి.

రాత్రి పడుకోబోయే ముందు, “నేను చేసుకున్న ధ్రువీకరణలు సరిగ్గా పాటించానా? లేదా? ” అని ఒకసారి సరి చూసుకోవాలి.

తొంబై తొమ్మిది శాతం పాటించకపోయినా, “రేపటి నుండి నేను పాటిస్తాను“ అని మరలా ధృవీకరణ చేసుకోవాలి.

అలా ప్రతీరోజూ విశ్లేషణ చేసుకోవాల్సిన నేను “ఇది ఆంగ్ల సంవత్సరాది ఇది మనకు సంబంధించినది కాదు, నేను ఉగాది నే చేసుకుంటాను” అనుకుంటే ఉపయోగం లేదు.

ఉగాది పండగ రోజు కూడా “వేప పూవు పచ్చడి తినాలి” అని అనుకుంటున్నాను తప్పితే, “ఈ జీవితానికి సంధించిన విశ్లేణ చేసుకోవాలి” అనుకోవడం లేదు.

ప్రాపంచికాన్ని విశ్లేషణ చేయడంలో మాత్రమే ఉండకుండా, “నా జీవితం లో నేను ఏమి చేస్తున్నాను?” అన్నది ఒక్కసారి వెనుదిరిగి చూసుకోవాల్సిన సమయమే ఈ డిసెంబర్ 31 వ తారీఖు.

“ఈ సంవత్సరం అంతా నేను ఎలా నడవాలి?” అని యోజన చేసుకోవాలి. ఈ సంవత్సరం అంతా కూడా "This life is best life I can ever have " అని అనుకోవాలి. ఎందుకంటే ఇది నాకు ఇవ్వబడిన జీవితమే గొప్ప జీవితం.


ఈ రోజు నుంచి నేను చేసేటటువంటి పూజలన్నీ కూడా "నీకు కృతజ్ఞతా పూర్వకంగా చేస్తాను" అని అమ్మకు చెప్పుకోవాలి. "రెండు కాళ్ళు, రెండు చేతులు మంచి వాక్కు ఇచ్చావు ఇంత కన్నా ఏమి కావాలి?" అంటే జీవితానికి రెండు పూటలా భోజనం రెండు జతల బట్టలు అందరికీ ఇస్తుంది. ఇంచు మించు నాకు కొన్ని అదనంగా ఇచ్చింది కాబట్టి నేను కృతజ్ఞతలు చెప్పుకోవాలి.

"రాబోయే సంవత్సరం సుఃఖము, సంతోషము వీటికన్నా ముఖ్యమైనది తృప్తి కలిగి ఉండేటట్లు చూడు తల్లీ!" అని అమ్మను ప్రార్థించాలి. అందుకే పుణ్యాహవచనంలో "శాంతిరస్తు! పుష్టిరస్తు! ఆరోగ్యమస్తు! ఐశ్వర్యమస్తు!" అంటారు. ఐశ్వర్యం అన్నిటి కన్నా చివరిలో ఉంది. మొదట శాంతిరస్తు అని ఉన్నది. "అమ్మా! ఈ సంవత్సరమంతా ప్రపంచములోని జనులందరూ కూడా సుఖ శాంతులతో వర్ధిల్లే విధంగా చూడు తల్లీ! అని ప్రపంచం కోసం మొదలు పెట్టి తరువాత మన జీవితంలో అలాగే "ఎప్పటిలాగే పోయిన సంవత్సరం చుసుకున్నట్లే నన్ను నా కుటుంబాన్ని మంచి ధర్మమార్గం లో నడిచేటట్టు చూడు. మంచి పురోభివృద్ధి జరిగేటట్లు చూడు తల్లీ!" అని అమ్మవారిని వేడుకుందాం.

## గురువాణి

అంతరార్థము





# శ్రీ దేవి ఖడ్గమాల

( 5వ భాగము)

# జ్ఞానం; విజ్ఞానం; సుజ్ఞానం; ప్రజ్ఞానం

(భాగము 5)

**ఇక్కడ ప్రస్తావిస్తున్న క్రమంలో**

**జ్ఞానం**
అనగా కేవలం ఒక వ్యక్తి లేదా ఒక వస్తువు యొక్క ఉనికిని గుర్తించడం. మనం పసి వయసులో ఒకానొక వస్తువు లేదా వ్యక్తి - ఉన్నారు లేదా ఉన్నది - అని గుర్తిస్తాం. దీనిని జ్ఞానం అని చెప్పవచ్చును.

**విజ్ఞానం**
అంటే ఒక వస్తువు యొక్క రంగు, రూపము, తత్త్వము లేదా ఈ భౌతిక ప్రపంచంలో మనకు ఉపయోగపడే గణితం, భౌతిక శాస్త్రం మొదలైనవి.

**సుజ్ఞానం**
అంటే ధర్మాన్ని ఆచరించడం, ఎప్పుడూ సత్యాన్నే మాట్లాడడం మరియు ఎవ్వరినీ నొప్పించకుండా ఉండడం.

**ప్రజ్ఞానం**
అంటే ప్రసిద్ధ జ్ఞానం. 'నేను ఎవరు?', 'నేను ఎక్కడనుండి వచ్చాను?', 'ఈ విశ్వం మొత్తం దేనితో నిర్మితమైంది?', 'ఈ విశ్వం కదులుతోందా లేదా స్థిరముగా ఉందా?', 'జననం-మరణం' వీటి మధ్యలో ఏముంది? ఇటువంటి జవాబులు తెలియని అనేక ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుంటే అదే ప్రజ్ఞానం. ఇది మన స్వభావము మరియు మన చుట్టూ ఉన్న విశ్వం యొక్క స్వభావము పైన విచారణ.

మహా వాక్యాలలో మొదటి వాక్యం "ప్రజ్ఞానం బ్రహ్మ" అంటే నేనే బ్రహ్మం అని తెలుసుకోవడం ప్రజ్ఞానం. కనుక, ఇక్కడ ప్రస్తావిస్తున్న'పుస్తకం' మనం భుక్తికి లేదా ఈ భౌతిక ప్రపంచంలో ఏదైనా పొందటానికి సహాయపడే జ్ఞానం కాదు. ప్రపంచాన్ని విశ్లేషించడానికి, ప్రపంచం గురించి తెలుసుకోవడానికి అవసరమైనది పుస్తకం అని చెప్పబడింది.

## స్రక్ భూషితాముజ్జ్వలామ్

స్రక్ అంటే మెడలో వ్రేలాడే మాల, భూషితాం అంటే అలంకరించబడినది; ఉజ్వలాం అంటే మిరుమిట్లు గొలిపేది. ఇక్కడ స్రక్ చాలా ప్రత్యేక అర్థాన్ని కలిగి ఉంది: ఆభరణాలు వేలాడుతున్న మెడ యొక్క స్థానం, మన యొక్క అహంకారాన్ని సూచిస్తుంది, ఖడ్గం తో అమ్మ మన మెడను ఖండిస్తోంది, అంటే ఆమె మన అహంకారాన్ని నరికి వేస్తోంది. మెడ మన మనస్సును మన మొండెంతో కలుపుతుంది మరియు అహంకారాన్ని సృష్టిస్తుంది. "ఆభరణాలపై దృష్టి పెట్టకూడదు" అన్న జ్ఞానాన్ని మనము నేర్చుకోవాలి.

"మణిమయ మకుటం కల్పయామి నమః, చంద్ర శకలం కల్పయామి నమః, సీమంత సిందూరం కల్పయామి నమః, పాద కటకం కల్పయామి నమః, రత్న నూపురం కల్పయామి నమః" అని చెబుతూ, మనము పూజ చేసేటప్పుడు అనేక ఆభరణాలు అమ్మవారికి సమర్పిస్తాము. భక్తునిగా ఈ ఆభరణాలపై దృష్టి సారిస్తే మాయలోనే ఉంటాము. "స్రక్ భూషితాం ఉజ్వలాం" పై దృష్టి కేంద్రీకరించడం వల్ల ఈ ఆభరణాలు అన్నీ మెడ నుండి వ్రేలాడుతూ ఉన్నాయని తెలుస్తుంది. ఖడ్గమాల పఠించడం కేవలం ఏదైనా ప్రాపంచిక విషయాలు పొందడం కోసం కాదు. మన లోపల జరుగుతున్న మార్పు గమనించడానికి మరియు అహంకారాన్ని తొలగించే మార్గం సుగమం కావడానికి ఖడ్గమాల ఉపయోగపడుతుంది. ఖడ్గమాల ఎందుకు పారాయణ చేస్తున్నామో దేవి నిరంతరం మనకు గుర్తుచేస్తోంది - అహంకారాన్ని తొలగించడమే ఏకైక ఉద్దేశ్యం, ఇంకొకటి కాదు. ఆ అడ్డంకి తొలగిపోయిన తర్వాత మనకి అన్నీ ఉన్నాయి అనే తృప్తిని పొందుతాము. అప్పుడు పరిపూర్ణ స్వరూపం గా మారతాము..

## త్వాం గౌరీం త్రిపురాం పరాత్పర కళాం శ్రీ చక్ర సంచారిణీమ్

**త్వాం గౌరీం**

త్వాం గౌరీం - నన్ను రక్షించేది నీవే.

గర్భం దాల్చినప్పటి నుండి నేను పుట్టే వరకు; నా ఎదుగుదలను పెంపొందించడానికి మావి సృష్టించావు;
నా రాకకు ముందే, గర్భాశయం లోపల నాకు రక్షణగా ఒక తొడుగును సృష్టించావు.

అమ్మా! నీకంటే దయగల వారెవరు?

త్వాం గౌరీం అనే ఈ పదానికి అందం అదే. జీవితాంతం మనల్ని ఆమె జాగ్రత్తగా కాపాడుతుంది. ఆమె మనల్ని రక్షించే మార్గాల గురించి కూడా మనకు తెలియదు. మనలని రక్షించమని మనం ప్రార్థించాల్సిన అవసరమే లేదు. మనం రోజూ ఖడ్గమాల పఠిస్తే ఆమె రక్షణ లభిస్తుంది

**త్రిపురాం**

త్రిపురా దేవి రూపంలో అమ్మ భూత, భవిష్యత్ మరియు వర్తమానాన్ని సూచిస్తున్నది. ఇంకా, ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి మరియు క్రియాశక్తులను కూడా సూచిస్తుంది.

ఏదైనా చేయాలనే సంకల్పం - అదే ఇచ్ఛా శక్తి.

ఆ సంకల్పాన్ని కార్యరూపంలోకి తెచ్చే ముందు ఎలా అమలు చేయాలో తెలుసుకోవాలి- అదే జ్ఞాన శక్తి.
ఒకసారి మనం కార్యకలాపాన్ని ప్రారంభించి చేసే పని క్రియా శక్తి.

త్రిపురా అనగా "నువ్వు నాకన్నా ముందర ఉన్నావు తల్లి" అని అర్థము. ఆ అర్థాన్ని ఇంకొంచం విశదీకరిస్తే ప్రస్తుతం మనము పెద్దవారిగా ప్రస్తుత రూపంలో ఉన్నాము; మునుపు శిశురూపంలో, అంతకు ముందు ఒక పిండం రూపములో, దాని కన్నా ముందు కేవలం బిందు రూపములో మాత్రమే ఉన్నాము. వీటన్నిటికీ ముందు ఆనంద స్థితి ఉంది. కాబట్టి అన్నిటికీ ఆనందమే మూలము.

**పరాత్పరకళాం**

మనం మాట్లాడుతున్నప్పుడు ఉత్పన్నమయ్యే అన్ని శబ్దాలు, మంత్రాలు ఓంకారంలో విలీనమవుతాయి. ఓంకారం నిశ్శబ్దంతో కలిసిపోతుంది. ఇటువంటి నిశబ్దం వెనకాతల అమ్మ ఉంటుంది. అనగా నిశబ్దములో కూడా అత్యుత్తమమైన నిశబ్దం అమ్మ! (Greatest silence of the silence). 'పరాత్పరకళాం' అంటే అదే. ఆమెను మించిన జ్ఞానం లేదు. ఆమెను మించిన నిశ్శబ్దం లేదు. ఆమెను మించిన ఆనందం లేదు. ఆమె నిరాధార మరియు సర్వాధార. ఆమెకు ఆధారము అవసరము లేదు. కానీ సర్వ సృష్టికి ఆమెయే ఆధారము. పరాత్పరకళాం అనేది ఎంతో అందమైన పదం. మనము చూస్తున్నది, చూడనిది అన్నీ అమ్మే.



# కాంచీపురం శ్రీవిద్యా జ్ఞాన పీఠం అప్‌డేట్

## ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులు

**సరిహద్దు రేఖ సర్వే**: శ్రీవిద్యా జ్ఞాన పీఠం సరిహద్దు రేఖ సర్వేను స్థానిక ప్రభుత్వ అధికారులు విజయవంతంగా నిర్వహించారు. మన పీఠం అభివృద్ధి ప్రక్రియలో ఈ ముఖ్యమైన దశ. మన భూమి విస్తీర్ణం మరియు దానిని మన రాబోయే ప్రాజెక్ట్‌ల కోసం ఎలా ఉపయోగించాలో పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

**కాంటూర్ సర్వే**: సరిహద్దు సర్వేతో పాటు సవివరమైన కాంటూర్ సర్వే కూడా పూర్తి చేశాం. ఈ రకమైన సర్వే మన భూమి యొక్క సహజ భూభాగం మరియు స్థలాకృతి గురించి అవసరమైన డేటాను అందిస్తుంది.

## జరుగుతున్న పనులు

**సైట్ డెవలప్‌మెంట్**: మనం ప్రస్తుతం సైట్ డెవలప్‌మెంట్ దశలో ఉన్నాము - ఇందులో ల్యాండ్ ఫిల్లింగ్ వంటి పనులు ఉన్నాయి. ఈ ప్రక్రియలో నిర్మాణం కోసం ల్యాండ్‌స్కేప్‌ని సరిదిద్దడం, భద్రత మరియు స్థిరత్వం కోసం అవసరమైన అన్ని నిబంధనలు మరియు ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం.

**బిల్డింగ్ అంచనాలు**: పీఠం పరిధిలోని వివిధ యూనిట్ల నిర్మాణానికి సంబంధించిన వివరణాత్మక అంచనాలను రూపొందించడంలో మేము చురుకుగా పని చేస్తున్నాము. ఈ అంచనాలు మెటీరియల్ ఖర్చులు, లేబర్, టైమ్ షెడ్యూల్‌లు మరియు మొత్తం బడ్జెట్ నుండి అన్ని అంశాలను కవర్ చేస్తాయి. సరైన ప్రాజెక్ట్ ప్రణాళిక మరియు ఆర్థిక నిర్వహణ కోసం ఈ కీలకమైన దశ అవసరం.

## పెండింగ్ పనులు:

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) ప్రాజెక్ట్ నివేదికలు**: కార్పొరేట్ దాతలకు అందించే సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను సిద్ధం చేసే ప్రక్రియలో ఉన్నాము. ఈ నివేదికలు మన ప్రాజెక్ట్‌ల స్వభావం మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత సూత్రాలకు అనుగుణంగా ఎలా ఉంటాయి అనే వివరాలను వివరిస్తాయి.

**CSR నిధులను పొందడంలో మనకు సహాయం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని సంప్రదించవలసిందిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.**





# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః**

అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది. ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ గారిచే ఒక శ్రీ విద్యా జ్ఞాన పీఠము నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన రాజరాజేశ్వరి, సదాశివునిమీద ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో రాజశ్యామల, వారాహీ దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు.

అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి.

నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడజాలై కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము.

వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.



దాతలు దిగువ ఇవ్వ బడిన QR code ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును. మరిన్ని వివరములకు 8088256632, 9951998444, 8861858899 లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు.

డొనేషన్ ఇచ్చెడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము





# మన ఇంట్లో విగ్రహాలకు మనమే ప్రాణ ప్రతిష్ఠ ఎలా చేసుకోవచ్చును? (2వ భాగము)

# ప్రాణ ప్రతిష్ఠ (2వ భాగము)

క్రిందటి సంచికలో జలాధివాసం గురించి తెలుసుకున్నాము. ఇప్పుడు మిగిలిన అధివాసములు మరియు కళావాహన గురించి తెలుసుకుందాము.

మొదటి రోజు జలాధివాసం అయిన తరువాత, మరునాడు అంటే రెండవ రోజు, సుప్రభాతం పాడుకుంటూ ఆ విగ్రహాన్ని లేదా యంత్రాన్ని బయటకి తీసి, మళ్ళీ ఒకసారి నీళ్ళుపోసి శుభ్రం చేసి, అలంకారంచేసి, మళ్ళా పదహారు ఉపచారాల పూజ చేయాలి. స్తోత్ర పారాయణ చేయాలి. సాయంకాలం కుడా అదే పారాయణ, పూజ చేయాలి. ఈసారి ఆ విగ్రహాన్ని లేదా యంత్రాన్ని పాలల్లో పూర్తిగా మునిగేటట్టు ఉంచాలి.. దీన్ని "క్షీరాధివాసం" అంటారు.

అలాగే మూడవ రోజు కూడా రెండు పూటల పూజ చేసి, సాయంకాలం పూజ తరువాత ధాన్యములో మునిగేటట్లు ఉంచాలి. దీనిని "ధాన్యాధివాసం" అని అంటారు.

నాలుగవ రోజు రెండు పూటల పూజ చేసి, సాయంకాలం పూజ తరువాత, పుష్పాలలో మునిగేటట్లు ఉంచాలి, దీనిని "పుష్పాధివాసం" అని అంటారు.

ఐదవ రోజు రెండు పూటల పూజ చేసి, సాయంకాలం పూజ తరువాత, ఒక పీఠముమీద రవికలగుడ్డ పరిచి పరుపులాచేసి మరొక పక్క తలగడలాగ ఇంకొక రవికల గుడ్డ మడిచి పెట్టి అమ్మవారిని (ఏ విగ్రహం కొనుక్కున్నారో ఆ దేవతని) లేదా యంత్రాన్ని ఆ శయ్యమీద పడుకోబెట్టాలి. దీనిని "శయ్యాధివాసం" అని అంటారు. శయ్య అంటే మంచం అన్నమాట. కొంతమంధి ఆ శయ్య చుట్టూరా కాస్త స్వీట్లు, ఒక వెండిగ్లాసులో పాలు పెట్టి, శయ్య మీద మల్లెపూలు వేసి, ఒక అగర్ బత్తీ వెలిగించి అక్కడ పెడతారు. అలాగే ఆ దేవత పక్కన రెండవ శక్తి... శివుడైతే పార్వతి దేవి, పార్వతి అయితే శివలింగం, విష్ణుమూర్తి అయితే లక్ష్మీదేవిని... అలా దంపతుల విగ్రహాలను పెట్టి, ఆ రాత్రంతా శయ్యాధివాసం చేయిస్తారు దీనినే తమిళంలో “పళ్లి అరై సేవై” అంటారు. దీన్ని ఇప్పటికీ తమిళనాడులోని కొన్ని దేవాలయాలలో ప్రతి రోజూ చేస్తారు.

ఆరవ రోజు విగ్రహం లేదా యంత్రాన్ని పైకి తీసి, స్నానం చేయించి ఈ సారి విశేషంగా పూజ చెయ్యాలి. అంటే పదహారు ఉపచారాల పూజలలో, ముందుగా ధ్యానం, ఆవాహనం చేసి, ఆ తరువాత కళావాహన చేయాలి. ఈ కళావాహనలో భాగంగా, అగ్ని, సూర్య, సోమ, బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివ, శ్రీదేవి, శివ పాదామృత, శక్తి పాదామృత, శివశక్తి సామరస్య పాదామృత, కరుణ రసామృత, మాతృ క్షీర ధార, జన్మ రాహిత్య, గురు పాదుక కళలు మొత్తం 99 కళలు ఆవాహన చేయాలి. అది ఎలాగంటే, 9 దర్భలు దారంతో ఒక కట్ట లాగా కట్టి, ఆ దర్భ కొనలతో అమ్మవారి విగ్రహము లేదా యంత్రము మూలాధార స్థానంలో స్పృశిస్తూ, అగ్ని కళల మంత్రాలు 10 చదవాలి.(వీటి వివరాలు ప్రత్యేకంగా లింక్ లో ఇవ్వబడ్డాయి). దీని తరువాత అగ్ని మంత్రాన్ని పఠించాలి (అగ్నిం దూతం వృణీమహే...).

ఇలాగే మణిపూర స్థానంలో దర్భలతో స్పృశిస్తూ సూర్య కళలు 12 తరువాత సూర్య మంత్రం పఠించి, విశుద్ధి చక్ర స్థానంలో సోమకళలు 16, తరువాత సోమ మంత్రం చదవాలి. తరువాత మూలాధారంలో బ్రహ్మ కళలు 10 , స్వాధిష్ఠానంలో విష్ణు కళలు 10, మణిపూరంలో రుద్ర కళలు 10, అనాహతంలో ఈశ్వర కళలు 4, విశుద్ధిలో సదాశివ కళలు 16 మంత్రాలతో ఆవాహన చేయాలి. తరువాత, మరలా, వేదమంత్రాలతో మూలాధరంలో బ్రహ్మను, స్వాధిష్ఠానంలో విష్ణువును, మణిపూరంలో రుద్రుని, అనాహతంలో ఈశ్వరుని, విశుద్ధిలో సదాశివుని ప్రతిష్ఠ చేయాలి. ఆజ్ఞా చక్రంలో పంచదశీ మంత్రంతో శ్రీదేవిని ఆవాహనం చేయాలి.

తరువాత, మూలాధారంలో పృథ్వీ(భూమి) తత్వాన్ని స్వాధిష్ఠానంలో ఆపస్తత్వాన్ని (నీరు), మణిపూరంలో తేజస్తత్వాన్ని (అగ్ని) అనాహతంలో వాయు తత్వాన్ని (గాలి), విశుద్ధిలో ఆకాశ తత్వాన్ని, ఆజ్ఞా చక్రములో భూత, భవిష్యత్, వర్తమాన కాల మండలాన్ని, సహస్రారంలో అమృత మండలాన్ని ఆవాహనం చేయాలి. మరలా మరొక్కసారి మూలాధారంలో అగ్ని కళలు 10, మణిపూరంలో సూర్య కళలు 12, విశుద్ధిలో సోమ కళలు 16 పునః ప్రతిష్ఠ చేయాలి.



గురువాణి
శ్రీవిద్యా సాధన
సంపుటి 2 - సంచిక 4

దాని తరువాత, విశేష ప్రాణ ప్రతిష్ఠ మంత్రాలతో ఆ పరమేశ్వరీ పరమేశ్వరులను, సర్వావరణ దేవతలను, చతురాయతన దేవతలను, ఔఘత్రయమును (శ్రీ గురువు, పరమ గురువు, పరమేష్ఠి గురువు), ఇంద్రాది లోకపాలకులను, చైతన్య శక్తులను, సత్వ గుణ ప్రధానులైన యక్షిణీ కిన్నరాది దేవతలను, 64 కళలలో ప్రధాన కళలను, చతుష్షష్టి కోటి యోగినీ గణములను ఆవాహన చేసి, చివరగా మన దేహంలోనుండి, సర్వ అంగములనుండి ప్రాణ శక్తి రూపంలో అమ్మవారిని పైకి తీసి, ప్రత్యేకమైన ప్రాణ ప్రతిష్ఠ మంత్రములతో విగ్రహము లేదా యంత్రములో ప్రతిష్ఠ చేయాలి.

తరువాత, మిగిలిన ఉపచారములైన స్నాన, వస్త్ర,ఆభరణ, గంధ పుష్పములను సమర్పించి, లలితా సహస్రనామము, ఖడ్గమాల లలితా త్రిశతి లలితా అష్టోత్తరము యథాశక్తి పఠించి, విశేష కుంకుమ పూజ చేయవలెను (లలిత కాకుండా వేరే దేవతా విగ్రహము లేదా యంత్రము అయినప్పుడు, ఆ దేవతలకు సంబంధించిన అష్టోత్తరములు లేదా స్తోత్రములు చదవవలెను).
తరువాత, మిగిలిన ఉపచారములైన ధూప దీప నైవేద్యములు సమర్పించి, విశేష కర్పూర హారతిని చూపించి, యథాశక్తి గీత,నృత్య,నాట్యాది ఉపచారములతో ప్రతిష్ఠా కార్యక్రమమును పూర్తి చేయవలెను.

ప్రాణ ప్రతిష్ఠ చేసిన తరువాత, వీలున్నంతవరకు ప్రతి నిత్యం, యథాశక్తి పదహారు ఉపచారాల పూజ గాని, ఐదు ఉపచారాల పూజ గాని చేసి నైవేద్యం పెట్టి, అందరితో పంచుకుని తినడం ఉత్తమమైన పూజ విధానం.

చివరిగా, అధివాసాలు ఎందుకు చేస్తున్నామో చిన్న వివరణ క్రింద ఇవ్వబడుతున్నది.
- జీవి జన్మించే సమయంలో, అమ్మ గర్భంలో ఉన్నప్పుడు, ప్లాసెంటా(Placenta) చాలా పల్చగా ఉంటుంధి, ఆ సందర్భాన్ని మళ్ళీ పునః సృష్టి చేస్తున్నాము. అందువల్ల మొట్టమొదట విగ్రహాన్నిలేదా యంత్రమును నీళ్లలో ఉంచుతున్నాము. ఇదే జలాధివాసము.
- కొన్ని రోజులకు ప్లాసెంటా (Placenta) కొంచెం చిక్క పడుతుంధి. దీనిని సూచిస్తూ విగ్రహం లేదా యంత్రాన్ని పాలల్లో ఉంచుతున్నాము. అదే "క్షీరాధివాసం".
- కొన్ని రోజుల తరువాత ప్రాణం వస్తుంధి. ఈ స్థితికి ప్రతీకగా విగ్రహం లేదా యంత్రాన్ని ధాన్యంలో ఉంచుతున్నాము. అదే "ధాన్యాధివాసం".
- కొన్ని రోజుల తరువాత బుద్ధి (మైండ్) ఏర్పడుతుంది. దీనిని సూచిస్తూ, విగ్రహం లేదా యంత్రాన్ని పుష్పములలో ఉంచుతున్నాము. అదే "పుష్పాధివాసం".
- నెలలు నిండేక జీవి భూమి మీద పడుతుంది. దీనిని సూచిస్తూ విగ్రహము లేదా యంత్రమును శయ్యపై పరుండబెడుతున్నాము. అదే "శయ్యాధివాసం".

ఈ విధంగా ఒక జీవి ఈ భూమి మీదకు వచ్చేటప్పుడు ఏ అవస్థలు ఉంటాయో, ఆ యొక్క అవస్థలు ఆ విగ్రహం లేదా యంత్రంలో కుడా అధివాసాల మూలంగా ఆపాదించి, ఆ విగ్రహం లేదా యంత్రానికి ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నాము.

ఇలాగ, మన విగ్రహాలు లేదా యంత్రాలకు మనమే తదేక భక్తితో ప్రాణ ప్రతిష్ఠ చేసుకుంటే, వచ్చే తృప్తి లేదా ఆనందాన్ని దేనితోనూ పోల్చలేము. పైగా, దేవత కూడా యథాశక్తి మనచే పఠింపబడిన మంత్రాలతో బహుతృప్తి చెంది, మన ఇంటిలో స్థిర నివాసం ఏర్పరచుకుంటుంది అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

వెబ్‌సైట్ నుండి పూర్తి ప్రాణ ప్రతిష్ఠ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




# శ్రీ కాలభైరవేశ్వర స్వామి ఆలయం

## మరియు

# పంచలింగ దేవాలయాలు

ఆదిచుంచ నగరి, కర్నాటక



ప్రతీ శివాలయంలో కాలభైరవ స్వామికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. కానీ శతాబ్దాలుగా, కాశిలో వలెనే, అరుదుగా మాత్రమే కాలభైరవ స్వామికి ప్రత్యేకమైన దేవాలయం కనబడుతుంది. దక్షిణ భారతదేశంలో గల 'ఆదిచుంచ నగరి' లోని ఈ ఆలయం కాలభైరవుడికి అంకితం చేయబడిన ఏకైక ఆలయం కావడం విశేషం. ఈ ఆలయం బెంగళూరు నగరానికి 111 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి 48పైన ఉన్నది.


ఆదిచుంచ నగరి లోని శ్రీ కాలభైరవేశ్వర స్వామి ఆలయ ప్రధాన దైవం గంగాధరేశ్వరుడు. ఇక్కడ ఉన్న జ్వాలా పీఠాన్ని, పంచ లింగాలను, స్తంభాంబిక అమ్మవారిని భక్తులు భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఈ ఆలయములో 'బిందు సరోవర' పేరు గల పుష్కరిణి ఉన్నది. 'ఆకాశ భైరవ' అనే శిఖరము కూడా కలదు.

'శ్రీ క్షేత్ర ఆదిచుంచ నగరి' ఆలయానికి రెండు వేల సంవత్సరముల చరిత్ర ఉంది. ఎంతో పవిత్రత గల ఈ క్షేత్రములో అందరికీ దివ్య అనుభూతి కలుగుతుంది. ప్రాచీన వైదిక సంస్కృతి, ఆధ్యాత్మికత విలువలతో ఈ ఆలయము స్థాపించబడింది. ఇక్కడ ప్రకృతికి ఎంతో విలువ ఇచ్చి ఆరాధిస్తారు. విశ్వ శాంతి కొరకు యజ్ఞాలు మరియు ప్రార్థనలు నిర్వహిస్తారు.

## ఆదిచుంచ నగరి ఆలయ పురాణం

ఆదిచుంచ నగరి క్షేత్రం శివుని యొక్క పవిత్ర ప్రదేశం. శివుడు తపస్సు చేస్తున్న సమయంలో, చాలా కాలంగా ఈ ప్రాంతాన్ని మొత్తం పీడిస్తున్న ఇద్దరు రాక్షస సోదరులు చుంచ మరియు కంచలను మ్రింగివేసాడు. ఈ కారణము వల్ల ఈ ప్రాంతానికి "ఆదిచుంచ నగరి మరియు చుంచనకోటి" అని పేరు వచ్చింది. ఆదిచుంచ నగరిలో గంగాధరేశ్వర, మల్లేశ్వర, చంద్రమౌళీశ్వర, సిద్దేశ్వర, సోమేశ్వర అంశలతో తాను పంచలింగాల రూపంలో నివసిస్తానని శివుడు హామీ ఇచ్చాడు. అందువలన శ్రీ కాలభైరవేశ్వర స్వామి ఆలయాన్ని "పంచలింగ క్షేత్రం" అని కూడా అంటారు. ఆదిచుంచ నగరి ఆలయంలో గంగాధరేశ్వరుడు (సోమేశ్వరుడు) అధిష్టాన దేవత, చంద్రమౌళీశ్వరుడు 'ఆత్మార్ధ దేవత' శివుని అంశ అయిన శ్రీ కాలభైరవేశ్వరస్వామి క్షేత్ర పాలకుడు. కంబదమ్మ లేదా స్థంబాంబికే అవతారంలో, స్తంభ రూపంలో ఉన్న పార్వతి దేవి కూడా ఇక్కడ పూజింపబడుతుంది.

శివుని యొక్క జటాజూటం నుండి విడుదలైన పవిత్ర జలం, బిందు సరోవర పుష్కరిణికి కొన్ని వందల అడుగుల ఎత్తులో నిలిచి ఆదిచుంచనగిరిని ఏర్పరిచిందని పురాణము. భక్తులు తమ పాపాలను, అజ్ఞానాన్ని పోగొట్టుకోవడానికి సరస్సులో పవిత్ర స్నానం చేస్తారు. ఆదిచుంచ నగరి ఆలయం గురించి శివపురాణం మరియు అనేక శాసనాలలో ప్రస్తావించబడింది. మఠం మరియు సిద్ధ సింహాసనాన్ని స్థాపించిన సిద్ధ యోగికి ఆది రుద్రుడు ఈ పవిత్ర భూమిని అప్పగించాడని పురాణాలు వెల్లడిస్తున్నాయి. సమాజంలో ధర్మాన్ని వ్యాప్తి చేయమని శివుడు సిద్ధ యోగికి సూచించాడు.







## ఆలయం గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు

• సంతానం లేనివారు మరియు అవివాహితులు ఆదిచుంచనగిరి ఆలయాన్ని సందర్శించి తమ కోరికలు తీర్చే కంబదమ్మ దేవికి ప్రార్థనలు చేస్తే, ఆ కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

• 7 అడుగుల ఎత్తైన గణేశ విగ్రహం, 6 అడుగుల సుబ్రమణ్య విగ్రహం, 23 అడుగుల నాగలింగేశ్వరుని విగ్రహం, బంగారంతో పూతపూసిన 25 అడుగుల ధ్వజ స్తంభం మరియు ఎనిమిది 11 అడుగుల భైరవ ప్రతిమలను భక్తులు ఇక్కడ సందర్శించవచ్చు.

• ఆలయం యొక్క అద్భుతమైన శిల్పకళ ఆనాటి శిల్పుల అనితర సాధ్యమైన ప్రతిభను చాటి చెప్తుంది.

• శివుడు తన తపస్సు ప్రారంభించిన ఈ ప్రదేశాన్ని అగ్ని పీఠం లేదా జ్వాలా పీఠం అని కూడా అంటారు.

• జాతర ఉత్సవాలు, నవరాత్రులు మరియు శివరాత్రులలో లక్షలాది మంది భక్తులు ఆలయానికి మరియు పీఠానికి తరలివస్తారు.

• శ్రీ మఠం ప్రతిరోజూ ఇరవై వేల మందికి పైగా భక్తులకు ఉచితంగా ఆహారం అందజేస్తుంది. అందువల్ల "అన్నదాన మఠం" అనే మరో పేరును సంపాదించుకుంది.

• భక్తులకే కాకుండా, కులమత భేదం లేకుండా, ఆకలితో ఉన్న ఎవ్వరికైనా ఇక్కడ ఆహారం అందిస్తారు.

• కాలభైరవేశ్వర స్వామి ఆలయం చుట్టూరా ఉన్న అందమైన మయూర వనం భక్తులకు మరియు పర్యాటకుల మనస్సులకు శాంతిని కలిగించి, వారిలోని ఆధ్యాత్మిక భావాలను మరింతగా పెంపొందిస్తుంది.

• సాధారణముగా అన్ని శివాలయాల్లో భక్తులు దేవత ముందు కనిపించే నంది విగ్రహం ద్వారా శివుడిని చూస్తారు. కానీ ఇక్కడ తన వాహనంగా శునక విగ్రహాన్ని చూడవచ్చును.

• ఆలయం ద్రావిడ నిర్మాణ శైలిలో నిర్మించబడినట్లు కనిపిస్తున్నప్పటికీ, 'విమాన గోపురం' చోళుల శైలిని ప్రతిబింబిస్తుంది.

• చుంచనగిరి అతిథి గృహం 5000 మంది భక్తులకు వసతి కల్పిస్తుంది.



## ఆదిచుంచ నగరి కాలభైరవేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలు

- కాలభైరవ జయంతి నాడు, భక్తులు తమ పాపాలను పోగొట్టుకున, జీవితంలో శాశ్వతమైన సంతోషాన్ని పొందేందుకు, కాలభైరవేశ్వరుని కథలను పఠిస్తూ పూజలు నిర్వహిస్తారు.

- ప్రతి నెలలో వచ్చే కాల భైరవాష్టమి రోజున, ప్రజలు ఆర్థిక స్థిరత్వం, శాంతి కోసం, జీవితంలో విజయం సాధించడానికి కాలభైరవేశ్వర స్వామిని పూజిస్తారు. శ్రీ కాలభైరవేశ్వర స్వామి తన భక్తులను ప్రతికూల భావోద్వేగాల నుండి, శత్రువులు మరియు దుష్టశక్తుల నుండి రక్షిస్తాడు.

కాలభైరవుడు శనీశ్వర గ్రహాన్ని పాలించే దేవుడు. అందుచేత, శనివారాలలో ఆయనకు ప్రార్థనలు చేయడం వల్ల శనీశ్వరుని యొక్క ప్రతికూల ప్రభావాల నుండి భక్తులకు ఉపశమనం లభిస్తుంది.

## ఆదిచుంచ నగరి కాలభైరవేశ్వర స్వామి ఆలయాన్ని చేరుకునే మార్గములు

**రోడ్డు మార్గము:**
కాలభైరవేశ్వర స్వామి ఆలయానికి చేరుకోవడానికి తరచుగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.

**రైలు మార్గం:**
మాండ్య, మైసూర్, హాసన్ మరియు బెంగళూరు నుండి యాత్రికులు రైలు ద్వారా చేరుకోవచ్చు

**విమాన మార్గం:**
బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయం ఆదిచుంచనగిరికి 130 కి.మీ దూరంలో ఉన్న సమీప విమానాశ్రయం. ఇది అన్ని ప్రధాన అంతర్జాతీయ మరియు దేశీయ విమానాశ్రయాలకు బాగా అనుసంధానించబడి ఉంది.



# అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి తరుణోపాయం

అనారోగ్య సమస్యలకి లలితాసహస్రనామంలో అనేక పరిష్కారాలు ఉన్నాయి. లలితాసహస్రనామం లో లలితా దేవి నామాలు 365 పంక్తులలో ఉన్నాయి. వీనిలో కొన్ని నామాలు మన శరీరంలోని కొన్ని భాగాలను, ఆ భాగాల వెనుక ఉన్న తేజస్సుని ఉద్దేశించి చెప్పబడి ఉన్నాయి.

ఉదాహరణకు, కీళ్లనొప్పులకు 'మాణిక్య మకుటాకార జానుద్వయ విరాజిత' అనే నామము ఒకటి.

జానువు అంటే మోకాలు. "జానువుల్లో ఉన్నటువంటి ఓ శక్తీ! నువ్వు నిద్రాణంగా ఉంటే నాకు కాళ్లు నెప్పులు పుడుతున్నాయి" అని అమ్మతో మాట్లాడుతున్నట్టు భావన చెయ్యాలి. ఆ నామాన్ని ప్రతి పంక్తి ముందూ, వెనకా పెట్టి పారాయణ చేస్తే అది సంపుటీకరణ. ఈ విధంగా తొంభై రోజులు చేయాలి. ఏ నైవేద్యాలూ అక్కర్లేదు. పూజా విధానంతో పనిలేదు. కుడి చెయ్యి ఎడమ మోకాలు మీద ఎడమ చెయ్యి కుడి మోకాలు మీద పెట్టుకుని పారాయణ చేస్తే మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి.

- వీపునొప్పి - 'మూలాధారంబుజారూఢాపంచవక్త్ర అస్థి సంస్థితా'.
- రక్త పోటు లేదా బ్లడ్ ప్రెషర్ - 'దంష్ట్రోజ్వలా అక్షమాలాది ధరా రుధిర సంస్థితా'.
- మేధస్సు - 'మేధోనిష్టామధుప్రీతాబంధిన్యాదిసమన్వితా'
- చర్మ వ్యాధులకు 'పాయసాన్న ప్రియా త్వక్స్థా పశులోక భయంకరీ'. త్వక్ అనగా చర్మం. చర్మం మీద సమస్య ఉన్న ప్రాంతంలో తులసి ఆకు రసము, చందనపు ఆయిల్, పసుపు రాస్తూ, ఆ నామము తో సంపుటీకరణ చేసి లలితాసహస్రం చదివితే తొంభై రోజుల్లో అది నయం అవుతుంది.

ఈ విధంగా, ఆర్థిక పరమైన సమస్యలకు, ఉద్యోగ పరమైన సమస్యలకు, ఇటువంటి అనేక సమస్యలకు పరిష్కారాలు లలితా సహస్రనామం లో ఉన్నాయి. దాన్ని ఎలా చెయ్యాలో శాస్త్రంలో చెప్పబడింది. ఆ ప్రకారం చెయ్యగలిగితే ఆ నామంలో ఉన్నటువంటి శబ్ద తరంగాల వల్ల ఒక అద్భుతం జరిగి, మనలో ఆ సమస్య పరిష్కారం అవుతుంది.

వీటితో బాటు, మరికొన్ని నివారణోపాయాలు కూడా చెప్పబడ్డాయి.

- మానసిక సమస్యల నివారణకు వారాహి మంత్రం.
- వాక్కు సరిగ్గా లేని వారికి,ఐదేళ్లయినా, ఆరేళ్లైనా మాటలు రాని పిల్లలకు వాగ్దేవత మంత్రం. పిల్లలు చెప్పలేకపోతే, పిల్లల తల్లి, ఆ పిల్లవాని కంఠం దగ్గర చేయి పెట్టి ఈ మంత్రం చెప్పాలి.

వీటన్నింటిలో గుర్తు ఉంచుకొనవలసిన విషయము ఒకటిఉన్నది. మొట్టమొదటి రోజే మనకు ఆ కోరిక ఉండాలి. “అమ్మా, ఈ రోగం ఏదో వచ్చింది. కాస్త బాధ పెడుతోంది, సంపుటీకరణ చెయ్యమని గురువు గారు చెప్పారు. చేస్తున్నాను, కాస్త చూసుకో తల్లి” అని చెప్పుకోవాలి. మరుసటి రోజు నుండి “అమ్మా! నాకు ఎంత అద్భుతమైన అవకాశం ఇచ్చావు! ఈ రోగం వలన ఇంత గొప్ప మంత్రాన్ని చెప్పుకుంటున్నాను.

తొంబై రోజులు అవకాశం ఇచ్చావు.” అని ఈ సమస్యని ఒక అవకాశంలా భావించాలి. అలా చెయ్యగలిగినప్పుడు చాలామందికి తొంబై రోజుల్లో నయం కావడం గమనించాము.

"మంత్రానికి చింతకాయలు రాలతాయా?" అంటారు. మంత్రం నియమాలతో సరిగ్గా చదివితే, అరటిచెట్టు నుండి కూడా చింతకాయలు రాలవచ్చును. చింతచెట్టు నుండి రాలితే గొప్పతనం ఏముంది? అరటిచెట్టు నుండి కూడా చింతకాయలు రాల్చవచ్చు. అంత గొప్ప బలం మంత్రములో ఉంది. కానీ దాని ఉపాసన విధానం ఒక గురువు దగ్గర నేర్చుకోవాలి. "అది నాకు అవసరమా కాదా?" అని నిర్ణయించుకుని చెయ్యగలిగితే తప్పకుండా సిద్ధిస్తుంది.



గురువాణి
ప్రశ్నలు - సమాధానములు
సంపుటి 2 - సంచిక 4

# పిల్లలకి పేర్లు పెట్టే విషయంలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి?

ఉపాసనలో, విగ్రహారాధన, యంత్రానికి పూజ చెయ్యడం, సువాసినీ పూజ - ఇలా మూడు పద్ధతులుగా ఉంటాయి. విగ్రహారాధనలో కొన్ని పరిమితులు ఉంటాయి. అంటే నాలాగే ఆవిడకీ ఒక ఆకారం ఉన్నది అని నేను అనుకుంటాను. నాలాంటి ఆకారమే ఉండడంచేత దానికి సంధానం అవ్వడానికి అవకాశం ఉంది. దానికన్నా గొప్ప శక్తివంతమైనది యంత్రం. యంత్రం 2-dimensional అయినా ఉండొచ్చు, 3-dimensional అయినా ఉండొచ్చు. ప్రకృతిలో ఉన్నటువంటి ఆధ్యాత్మిక శక్తినంతా ఆ యంత్రంలో ఉన్న త్రికోణాలు, షట్కోణాలూ, చతురస్రాలూ, వృత్తాలూ, వీనిలో గీతలు కలిసే స్థానాలలో (వీటినే సంధులు అంటారు) కేంద్రీకృతం చేసి, ఒక ఆకారానికి అతీతంగా ఉపాసన చేస్తారు. అందువల్ల ఇది రూపం కన్నా గొప్పది. ఇక యంత్రం కన్నా గొప్పదేమిటంటే సువాసినీ పూజ. 'సువాసిన్యర్చనప్రీతా శోభనా శుద్ధమానసా' అని లలితా సహస్రనామంలో చెప్పబడింది. అంటే, ఆడవాళ్లు మాత్రమే కాదు; అందరినీ - జగత్తులో చూసే ప్రతీ దాన్ని మనం ఒక దైవిక దృష్టితో చూడాలి.

యంత్రం చాలా శక్తివంతమైనదని అంటారు. మనకొక problem ఉంది. ఈ దేవత శక్తివంతమైనదంటే భయం. "ఏమైనా తప్పు చేస్తే శిక్షిస్తుందేమో!" అనే భయం. పోనీ ఈ దేవతకి శక్తి లేదంటే "అలాంటప్పుడు పూజేందుకు చెయ్యడం? ఇంకేమి చేస్తుందా దేవత?" ఇలాంటి ఆలోచనలు మనసులోకి రానీయకుండా, అమ్మను నమ్మకంగా పూజించిప్పుడు, అమ్మ కరుణ మనకు లభిస్తుంది. ఏవైనా పొరపాట్లు జరిగినా, అమ్మ క్షమిస్తుంది.

యంత్రం అన్నది ఏడు ఆవరణలు కానీ, ఐదు ఆవరణలు కానీ, తొమ్మిదవరణాలు కానీ ఉంటుంది. ఏడువరణలు ఉంటే, మనలోని చక్రాలకు సంకేతం. అయిదు ఆవరణలు ఉంటే, మన ఇంద్రియాలూ పంచకోశాలూ వాటికి సంకేతం. ఇప్పుడు శ్రీ చక్రం తొమ్మిది ఆవరణలు. పరశురామ కల్పసూత్రంలో చెప్పిందేమిటంటే, అక్కడున్నటువంటి తొమ్మిదావరణలూ మన శరీరమే. మొదటి ఆవరణ పాదములకు, రెండవ ఆవరణ కటి ప్రదేశానికి, మిగతా ఏడూ ఏడు చక్రాలకి అని చెప్తారు.

శ్రీ చక్రం ఇంట్లో పెట్టుకుంటే మొట్టమొదట భార్యా భర్తల మధ్య సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆ ఇంట్లో మనశ్శాంతికి కరువుండదు. ఆ ఇంట్లో అలక్ష్మి ఉండదు. అంటే డబ్బు వచ్చేస్తుందని కాదు, పది రూపాయులున్నాకూడా సుఖంగా ఉండేటటువంటి గొప్ప మనశ్శాంతి ఉంటుంది. అపమృత్యువు ఉండదు. ఇష్ట జన వియోగం ఉండదు. ఉపాసన చేసినప్పుడు ఆ శక్తి గురించి తెలుస్తుంది.

ఈ చక్రాన్ని శ్రీ చక్రరాజ నిలయా అంటారు. మన ఇంట్లో ఉన్న యంత్రానికి, పంచ ఉపచారాలు కానీ షోడశ ఉపచారాలు కానీ మనం చేయవచ్చును. తొమ్మిది రకాల నైవేద్యాలు చెయ్యాలి అని చెబుతూ ఉంటారు కదా. నిజానికి నువ్వు ఒక్క నైవేద్యం పెడితే చాలును – అమ్మ సంతోషిస్తుంది. అది కూడా నువ్వు తినే పదార్థాలే అమ్మకు నైవేద్యం పెట్టి నువ్వు తినమని శాస్త్రం చెబుతున్నది.

పుష్పం మొగ్గ గా ఉన్నప్పుడు పూజలో వాడకూడదు. ఎందుకంటే "ఐం హ్రీం శ్రీం హం ఆకాశాత్మనే ఇంద్రియ నిగ్రహం పుష్పం కల్పయామి నమః" అంటుంది మంత్రం. అంటే, ఇంద్రియములకు లోబడకుండా ఉన్నటువంటి విశాల హృదయానికి సంకేతంగా విరిసిన పుష్పాన్ని సమర్పిస్తున్నాను. పుష్పం వేస్తున్నప్పుడు నేను అలా ఉండాలని నాకు చెప్పుకోవాలి.

ధూపం- 'అరిషడ్వర్గవిసర్జనం ధూపం కల్పయామి నమః' అది వెలిగిస్తున్నప్పుడు, "నాలో నల్లగా పేరుకుపోయిన కోపము, ద్వేషము, ఈర్ష, అసూయ మొదలైన వాటిని నీ జ్ఞానాగ్నిలో దహించి భస్మమైపోయాక వచ్చేటటువంటి సువాసనను నీకు అర్పిస్తున్నాను తల్లీ" అని భావించాలి. ఏ రకం అగరబత్తీ వాడావు అనేది ముఖ్యం కాదు. అమ్మవారికి కావాల్సింది ధూపం కాదు - నీ కోపాన్ని ఇచ్చెయ్యాలి. ధూపాన్ని ఇచ్చి, కోపాన్ని దాచుకుంటున్నాము. అందువల్ల భయం వేస్తుంది.

'దీపం దర్శయామి' అన్నప్పుడు, నాయొక్క మూడో కన్ను తెరిచి జ్ఞాననేత్రం తో వున్నదంతా నీ స్వరూపం అని తెలుసుకోగలగడమే నాయొక్క 'చిత్కళా దీపం దర్శయామి'.

'వం అమృత తత్వాత్మనే శివశక్తి సామరస్యం నైవేద్యం కల్పయామి నమః'. భార్య, భర్త కొట్టుకోకుండా ఉంటే గొప్ప నైవేద్యం అని చెప్పింది. ఇంట్లో దెబ్బలాడుకుంటూ ఇన్ని నైవేద్యాలు చేసిపెడుతుంటే జగన్మాత సంతోషించదు కదా! నేను-ప్రపంచంతో మమేకమైపోవడమే గొప్ప నైవేద్యం. కానీ, 'భక్తకన్నప్ప పంది మాంసం పెట్టాడు కదా! నేనూ పంది మాంసం పెడతాను' అంటే, కుదరదు. అక్కడ ఆ సందర్భంలో నాకు ఏమి దొరికిందో అది నైవేద్యం పెట్టాలి. అలాగ ప్రతిదానికి అంతరార్థాన్ని తెలుసుకుంటూ చేసే పూజకు ఫలితం ఎక్కువగా ఉంటుంది.

ఆ శ్రీ చక్రానికి మీరు ప్రత్యేక పూజలు చేయకపోయినా ఫరవాలేదు. మనసు ముఖ్యం కదా! "అమ్మా నువ్వు వున్నావు, నన్ను రక్షిస్తున్నావు" అని చెబుతూ, మనసారా నమస్కారం పెట్టినా చాలు. కుంకుమ పట్టుకుని 'శ్రీ మాత్రే నమః' అని అలా వేసి "చూస్తున్నావుకదా చాలా busy గా వుంది ఈ మాత్రం చెయ్యగలుగుతున్నాను" అని చెప్పుకోగలగాలి. అన్నం తినేటప్పుడు, ఆ కంచం తీసుకొచ్చి అక్కడ పెట్టి, "నువ్విచ్చిన భిక్ష తల్లీ" అని చెప్పుకుని తింటే, అదే నైవేద్యం కదా! "నేను తినేదానికి special గా ఉండాలి" అని ఏ శాస్త్రంలోనూ ఎక్కడా చెప్పలేదు. కానీ, ఆవిడకు అర్పించి తినాలి అని మాత్రం చెప్పబడింది.

చక్రము అందరి ఇళ్లలో ఉండవలసిన యంత్ర రాజము. కానీ దురదృష్టవశాత్తూ కొందరు, 'శ్రీచక్రాన్ని బ్రాహ్మణులు మాత్రమే ఇంట్లో పెట్టుకోవచ్చును, వాళ్లే పూజ చేయటానికి అర్హులు' అని చెబుతూ ఉంటారు. అది వాళ్ళ school of thought కావచ్చును. దాన్ని విమర్శించను. మా గురువుగారు చెప్పిందేమిటంటే, ప్రతి ఇంట్లోనూ శ్రీచక్రం ఉండాలి. శ్రీచక్రం తయారు చేయబడిన పదార్థములను బట్టి, మరియు, దానికి ప్రాణప్రతిష్ట చేసినఆ వ్యక్తి యొక్క శక్తిని బట్టి, ఆ శ్రీ చక్రంలోని శక్తి 50 ఏళ్ళ నుండి 500 ఏళ్ళ వరకూ ఉంటుందన్నమాట.

ప్రతిఒక్కళ్ళ ఇంట్లోనూ ఉండే ఆ యంత్రమే అమ్మయొక్క స్వరూపం. అందులో పదంలోనే వుంది యం-త్రం. యకారమంటే క్షీణత లేదా నాశనం. త్ర-అంటే రక్షణ. 'త్రాహిమాం కృపయా దేవీ శరణాగతవత్సల' నువ్వు నాశనమవకుండా రక్షించేది యంత్రం. అది ఉండ కూడదు అని చెప్పటం సబబు కాదు.

# శ్రీవిద్యలో నా ప్రయాణం

రాంనాథ్ అయ్యర్

**శ్రీ మాత్రే నమః**

కోవిడ్-19 సవాలుతో కూడిన నేపథ్యంలో నా ఆధ్యాత్మిక ప్రయాణం గణనీయమైన మలుపు తిరిగింది. అప్పటి వరకు నేను మరియు నా భార్య సంసారం సంసారం లోని సాధక బాధకాలతో బిజీగా ఉన్నాము. మా ఉద్యోగాల వల్లనో, మా పిల్లలు లేదా తల్లిదండ్రుల వల్లనో మేము ఎప్పటికప్పుడు బిజీగా ఉండేవారము. ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలనే కోరిక మాకు ఉన్నప్పటికీ, మేము చక్రంలో చిట్టెలుకలుగా అలా కొనసాగాము.



ప్రయాణము అనే ఒక్క అంశము తొలగించబడటం ద్వారా మహమ్మారి మా ప్రణాళికలను మార్చివేసింది. దానితో జెట్ లాగ్ లేదు మరియు స్థానిక ప్రయాణాలు లేవు.

అదే మా ఆధ్యాత్మిక అన్వేషణను ప్రారంభించడానికి అవసరమైన సమయాన్ని మాకు అందించింది. మార్గదర్శకత్వం అవసరమైనప్పుడు శివుడిని ప్రార్థించండి అని పెద్దలు చెప్తారు. మరియు అది మా విషయములో పనిచేసింది. రుద్రం, శివ పంచాక్షరి యొక్క రోజువారీ కీర్తనలు మమ్మల్ని గురు కరుణామయుల వద్దకు నడిపించాయి.

సరైన గురువును కనుగొనడం అనేది ఏదైనా ఆధ్యాత్మిక సాధనలో కీలకమైన దశ, ముఖ్యంగా శ్రీవిద్య వలె లోతైన మరియు సంక్లిష్టమైన సాధనలో అతి ముఖ్యమైనది. జనవరి 2022 లో మాడ్యూల్ 1 మరియు 2 కోసం నమోదు చేయాలనే మా నిర్ణయం ఒక పరివర్తన అనుభవం.

సాధనకు నిర్మాణాత్మక విధానం గురూజీ ద్వారా వివరించబడింది. ఇది మా ఆధ్యాత్మిక అన్వేషణకు రక్షణగా నిలిచింది. ఇది మాకు ఇంతకు ముందెన్నడూ అనుభవం లోకి వచ్చి ఉండలేదు. సాధారణ రోజువారీ పూజ నుండి ఆ తల్లితో లోతైన అనుబంధంతో నిర్మాణాత్మక 16 దశల నిత్య పూజకు మారడం నా ఆధ్యాత్మిక ప్రయాణంలో గణనీయమైన మార్పు.

మాడ్యూల్ 1 మరియు 2 లో భాగమైన 41-రోజుల గణపతి తర్పణ మరియు జపం మొదట్లో సవాలుగా ఉన్నప్పటికీ, చివరికి పరిపూర్ణ భావానికి మార్గం సుగమం చేసింది. క్రమశిక్షణ మాడ్యూల్ 3 మరియు 4 కి చేర్చింది. టెలిగ్రామ్ గ్రూపులు, యూట్యూబ్ వీడియోలు మరియు వార్తాలేఖలు వంటి వివిధ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా గురూజీ అందించిన మద్దతు అమూల్యమైనది. గురూజీ నుండి క్రమమైన మార్గదర్శకత్వం మరియు కమ్యూనికేషన్ స్పష్టత, ప్రేరణ మరియు భరోసాను అందించింది. ప్రత్యేకించి మేము ఇంటెన్సివ్ ప్రాక్టీసులను చేపట్టే ప్రక్రియలో ఉన్నప్పుడు అవి ఎంతగానో ఉపకరించాయి..

SVLC కమ్యూనిటీతో అనుభవాలు మరియు సవాళ్లను పంచుకోవడం, అది ఆన్‌లైన్‌లో ఉన్నప్పటికీ, పరస్పర మద్దతు యొక్క భావాన్ని సృష్టించింది. మేము ఇతర సాధకుల నుండి నేర్చుకుంటున్నాము. అంతర్ దృష్టి పొందుతున్నాము. మరియు మా అభ్యాసానికి అంకితభావంతో ఉండటానికి ప్రోత్సాహాన్ని పొందుతున్నాము.

పండుగలను జరుపుకోవడం మరియు వేర్వేరు తేదీలలో నిర్దిష్ట పూజలు నిర్వహించడంపై గురూజీ యొక్క మార్గదర్శకత్వం మా ఆధ్యాత్మిక ప్రయాణంలో ముఖ్యమైన భాగంగా మారింది. సాంప్రదాయ పండుగలలో ఆధ్యాత్మిక అభ్యాసాలను ఏకీకృతం చేయడం వేడుకలకు లోతు మరియు అర్థాన్ని జోడించి, వాటిని లోతైన ఆధ్యాత్మిక వృద్ధికి అవకాశాలుగా మారుస్తుంది.

ఆధ్యాత్మిక దృష్టితో ఈ పండుగలను జరుపుకోవడం సంప్రదాయాలపై మన అవగాహనను సుసంపన్నం చేయడమే కాకుండా మన వేడుకలకు ఉద్దేశ్యం మరియు బుద్ధిపూర్వక భావాన్ని కూడా తీసుకువస్తుంది.

శ్రీవిద్యా ఉపాసన జంటగా మా జీవితాల్లోకి తెచ్చిన సానుకూల మార్పుల గురించి పంచుకోవడం కూడా నిజంగా ఆనందదాయకంగా ఉంది. మా భాగస్వామ్య ఆధ్యాత్మిక సాధన జంటగా మా బంధాన్ని మరింత బలపరిచింది. సవాళ్లు జీవితంలో ఒక భాగమైనప్పటికీ, గత 10 నెలలు భిన్నంగా ఏమీ లేవు, వాటిని కలిసి నిర్వహించే మా సామర్థ్యం గణనీయంగా మెరుగుపడింది. శ్రీవిద్య అందించే ఈ దృఢత్వం జీవితంలోని ఒడిదుడుకులను నావిగేట్ చేయడంలో విలువైన ఆస్తి.

గురూజీ మరియు అమ్మ యొక్క మార్గదర్శకత్వం మరియు బోధనలు మన ఆధ్యాత్మిక ప్రయాణానికి మార్గదర్శక కాంతిగా పనిచేస్తాయి. మరియు ఆ జగన్మాతని అర్థం చేసుకునే మా ప్రయాణంలో వారి నుండి నిరంతర మార్గదర్శకత్వం మరియు ఆశీర్వాదం కోసం మేము ఎదురుచూస్తున్నాము.

**శ్రీ మాత్రే నమః**



# కొత్త రాజు

ఒక వ్యక్తి దేశదేశాలు తిరుగుతూ, ఒక రాజ్యానికి చేరుకున్నాడు.

ఆ రాజ్యంలో ప్రతి అయిదు సంవత్సరాలకూ ఒక కొత్త రాజును ఎన్నుకునే పద్ధతి ఉన్నది. అయిదు సంవత్సరాలు పూర్తి అయిన తరువాత, ఒక ఏనుగు పుష్పమాల తీసుకుని, రాజ్యం లోని పురవీధులలో తిరుగుతుంది. ఆ ఏనుగు ఎవరి మెడలో ఆ పుష్పమాల వేస్తే, వారే ఆ రాజ్యానికి కొత్త రాజు.

అలా ఏనుగు పుష్పమాల తో కొత్త రాజును ఎన్నుకునే రోజున ఈ కొత్త వ్యక్తి ఆ రాజ్యానికి చేరుకున్నాడు. ఏనుగు వెళుతూ వెళుతూ ఈ వ్యక్తి మెడలో పుష్పమాల వేసింది. అందరూ సంతోషంగా ఈ కొత్త వ్యక్తిని రాజుగా ఎన్నుకున్నారు.

కొత్త వ్యక్తిని రాజుగా ఎన్నుకున్నప్పుడు, అక్కడ ఉన్న మంత్రి అక్కడి నియమాలను తెలియజేశాడు.

1. ఎవరైతే రాజుగా ఎన్నుకోబడ్డారో, వారు అయిదు సంవత్సరాల పాటు రాజ్యం చేయాలి.
2. అయిదు సంవత్సరాల తరువాత ఆ వ్యక్తిని అక్కడినుండి చాలా దూరం తీసుకువెళ్లి, అక్కడ ఉన్న నదీ తీరంలో వదిలి వేస్తారు. వెనుకకు రానివ్వరు.
3. ఆ నదిలో క్రూరమైన మొసళ్లు, తదితర నీటి జంతువులు ఉంటాయి. వాటి దగ్గరికి వెళ్లిన వారెవరైనా సరే, వాటికి ఆహారం కాక తప్పదు.
4. ఏదో విధంగా ఆ నదిని దాటి అవతలికి వెళితే, అక్కడ పెద్ద అడవి ఉంటుంది. దానిలో అనేకమైన క్రూర మృగాలు ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకకు వచ్చేందుకు అవకాశం ఉండదు.

మంత్రి ఈ విధంగా అక్కడి నియమాలు తెలియజేశాడు.

కొత్త వ్యక్తి రాజు కాగానే గతంలో రాజుగా వ్యవహరించిన వ్యక్తుల గురించి ఆరా తీశాడు.

వారందరూ, అయిదు సంవత్సరాల తరువాత తన మరణం ఖాయం అని తెలిసినందున, ఆ అయిదు సంవత్సరాల సమయం ఎంతో విలాసవంతమైన జీవితం గడిపారు. తరువాత మొసళ్లకు ఆహారం అయిపోయారు.

ఇదంతా తెలుసుకున్న కొత్త రాజు అయిదు సంవత్సరాల కోసం తన ప్రణాళికను (పంచవర్ష ప్రణాళిక) తయారు చేసుకున్నాడు.

1. ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయంలో సగం ఆదాయాన్ని ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని నిర్ణయించాడు.

2. మొదటి సంవత్సరం వచ్చిన ఆదాయంలో సగం ప్రజల కోసం వినియోగించగా మిగిలిన ఆదాయాన్ని ఉపయోగించి, చాలా దూరంలో ఉన్న నది మీద వంతెనను నిర్మింపజేశాడు.

3. రెండవ సంవత్సరం వచ్చిన ఆదాయం ఉపయోగించి, వంతెన దాటి అవతలకు వెళ్లి, అడవిని బాగు చేయించి, అక్కడ పంటలు పండించుకునేందుకు వీలు కల్పించాడు.

4. మూడవ సంవత్సరం అక్కడ ఉన్న ప్రాంతాలను నివాసయోగ్యంగా చేయించాడు. ఎప్పుడైతే అక్కడ నివాసయోగ్యంగా స్థలం కనబడిందో, అక్కడ, ప్రజలు అక్కడ నివాసమేర్పరచుకోవడం ప్రారంభించారు.

5. నాలుగవ సంవత్సరం మిగిలిన ఆదాయంతో తన కోసం చక్కటి ఆవాసాన్ని అక్కడే ఏర్పాటు చేసుకున్నాడు.

6. అయిదవ సంవత్సరం, తాను హాయిగా బ్రతకడానికి కావలసిన సొమ్మును సమకూర్చుకున్నాడు.

అయిదు సంవత్సరాల కాలంలో ఈ రాజు చేసినన్ని అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఎవరూ చేసి ఉండలేదు. దాని కారణంగా, ప్రజలకు రాజుగారి మీద అభిమానం ఏర్పడింది. అయిదు సంవత్సరాల తరువాత రాజు గారు వెళ్లిపోతారు అని ప్రజలందరూ బాధపడుతున్నారు.

అలా అందరూ బాధ పడుతూ ఆయనకు వీడ్కోలు పలుకుదామని అక్కడిదాకా వచ్చి చూశారు.

ఏముంది

భవ్యమైన వంతెన నిర్మాణం అయి ఉన్నది.

అది దాటి వెళితే చక్కని పంటపొలాలు దర్శనం ఇచ్చాయి.

అవి దాటి వెళితే ప్రజలందరి కోసం నిర్మించబడిన గృహాలు కనిపించాయి.

అవి కూడా దాటి వెళితే, రాజు గారు శేష జీవితం గడపడానికి నిర్మించబడిన భవ్యమైన భవనం కనపడింది.

ఇక్కడ తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే,

మానవునిగా జన్మించిన మనకు కూడా పరిమితమైన సమయం ఉన్నది. ఆ పరిమిత సమయంలో ఎంతో కొంత మంచి చేయడం ద్వారా, మన శేష జీవితం సంతోషంతో గడపడంతో పాటు, పుణ్యాన్ని కూడా సంపాదించుకోవచ్చును.

# శ్లోకము

**ఓం తచ్చం యోరా వృణీమహే |**
**గాతుం యజ్ఞాయ | గాతుం యజ్ఞపతయే |**
**దేవీ స్వస్తిరస్తు నః | స్వస్తిర్-మానుషేభ్యః |**
**ఊర్ధ్వం జిగాతు భేషజం |**
**శం నో అస్తు ద్విపదే| శం చతుష్పదే |**
**ఓం శాంతిః శాంతిః శాంతిః ||**

# గురువాక్యం

తలిదండ్రులను పూజిస్తే, లక్ష్మీనారాయణులను పూజించినట్లే. తలిదండ్రులను పూజించడం అంటే..... వారు చెప్పిన మాటలు పాటించడమే.

## డిసెంబర్ లో వచ్చే పండుగలు



డిసెంబరు 18 సుబ్రహ్మణ్య షష్టి



డిసెంబరు 23 వైకుంఠ ఏకాదశి



డిసెంబరు 26 శ్రీ దత్తాత్రేయ జయంతి

డిసెంబరు 8 వ తారీఖు ఉత్థాన ఏకాదశి
డిసెంబరు 13 పోలి స్వర్గం
డిసెంబరు 18 సుబ్రహ్మణ్య షష్టి
డిసెంబరు 23 ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి
డిసెంబరు 26 శ్రీ దత్తాత్రేయ జయంతి

## డిసెంబర్‌లో శ్రీవిద్య క్లాస్ మాడ్యూల్స్ వివరాలు

**డిసెంబరు 8, 9 మరియు 10: ఇంగ్లీష్ లో**
ప్రాథమిక శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 1 & 2), భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:00 నుండి రాత్రి 9:00 వరకు

**డిసెంబరు 15, 16 మరియు 17: తెలుగు లో**
ప్రాథమిక శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 1 & 2), భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:00 నుండి రాత్రి 9:00 వరకు

NEW
**డిసెంబరు 22, 23 మరియు 24: హిందీ లో**
ప్రాథమిక శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 1 & 2), భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:00 నుండి రాత్రి 9:00 వరకు

నమోదు చేసుకోవడానికి క్రింది లింక్‌ని ఉపయోగించండి
https://srimeru.org/registration-form



శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

శరదృతువు **కార్తీక మాసము**

## NOVEMBER-DECEMBER

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | నవంబరు<br>14 కార్తీక మాసం ప్రారంభం<br>15 యమ విదియ భగినీహస్తభోజనం<br>17 వృశ్చిక సంక్రమణం ప. 12.38<br>17 నాగుల చవితి | **19** ౨౭<br>షష్ఠి ఉ.7.49 సప్తమి తె.5.39<br>శ్రవణం రా.11.54<br>అమృ ప.2.8 ల 3.38<br>ఉ.వ. 6.38 వరకు<br>రా.వ.3.37 ల 5.7 | **26** ౪<br>చతుర్దశీ ప.3.11<br>భరణి ప.2.12<br>అమృ ప.9.31 ల 11.4<br>రా.వ. 2.0 ల 3.35 | **3** ౧౧<br>షష్ఠి సా.6.23<br>ఆశ్రేష రా.9.24<br>అమృ రా.7.38 ల 9.24<br>ఉ.వ.9.6 ల 10.51 | **10** ౧౮<br>త్రయోదశీ తె.5.46<br>స్వాతి ప.10.41<br>అమృ రా.2.28 ల 4.8<br>సా.వ. 4.30 ల 6.9 |
| **MON**<br>ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 |  | **20** ౨౮<br>అష్టమి రా.3.19<br>ధనిష్ఠ రా.10.18<br>అమృ ప.12.35 ల 2.4<br>తె.వ. 4.59 ల 6.28 | ○ **27** ౫<br>పూర్ణిమ ప.2.10<br>కృత్తిక ప.1.49<br>అమృ ప.11.27 ల 1.1<br>తె.వ.5.51 ల | **4** ౧౨<br>సప్తమి రా.8.28<br>మఘ రా.11.57<br>అమృ రా.9.16 ల 11.2<br>ప.వ. 10.39 ల 12.25 | **11** ౧౯<br>చతుర్దశీ తె.5.49<br>విశాఖ ప.11.38<br>అమృ రా.1.28 ల 3.5<br>ప.వ.3.42 ల 5.19 |
| **TUE**<br>భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | **14** ౨౨<br>కార్తీకశుక్ల పాడ్యమి ప.2.23<br>అనూరాధ తె.4.23<br>అమృ సా.5.49 ల 7.26<br>ఉ.వ. 8.4 ల 9.42 | **21** ౨౯<br>నవమి రా.12.54<br>శతభిషం రా.8.37<br>అమృ ప.1.54 ల 3.23<br>రా.వ.2.34 ల 4.3 | **28** ౬<br>బ.పాడ్యమి ప.1.39<br>రోహిణి ప.1.54<br>అమృ ప.10.40 ల 12.16<br>పునరమృ రా.4.31 ల 6.09<br>ఉ.వ.7.27వ రావ 6.41ల8.19 | **5** ౧౩<br>అష్టమి రా.10.40<br>పుబ్బ రా.2.37<br>అమృ రా.7.29 ల 9.16<br>ఉ.వ. 8.49 ల 10.36 | ● **12** ౨౦<br>1 అమావాస్య తె.5.14<br>అనూరాధ ప.12.4<br>అమృ రా.3.13 ల 4.49<br>సా.వ. 5.39 ల 7.15 |
| **WED**<br>సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | **15** ౨౩<br>విదియ ప.1.52<br>జ్యేష్ఠ తె.4.11<br>అమృ రా.7.26 ల 9.1<br>ఉ.వ. 9.55 ల 11.30 | **22** ౩౦<br>దశమి రా.10.33<br>పూర్వాభాద్ర రా.6.57<br>అమృ ప.11.30 ల 12.59<br>రా.వ.3.55 ల 5.25 | **29** ౭<br>విదియ ప.1.39<br>మృగశిర ప.2.30<br>అమృ తె.5.6 ల 6.46<br>రా.వ.11.15 ల 12.56 | **6** ౧౪<br>నవమి రా.12.48<br>ఉత్తర తె.5.11<br>అమృ రా.9.11 ల 10.58<br>ప.వ.10.34 ల 12.21 | పండుగలు<br>14 గోవర్ధన పూజ<br>15 భగినీ హస్త భోజనము<br>20 అనూరాధకార్తె రా.7.41<br>22 యాజ్ఞవల్క్య జయంతి<br>23 బోధన ఏకాదశి, చిలుక ఏకాదశి<br>24 క్షీరాబ్ధి ద్వాదశి, క్షీరాబ్ధి వ్రతము<br>30 జ్యేష్ఠకార్తె రా. 10.48<br>డిసెంబరు<br>8 ముక్కోటి ఏకాదశి ఉత్థాన ఏకాదశి<br>11 మాస శివరాత్రి<br>12 సర్వ అమావాస్య |
| **THU**<br>బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | **16** ౨౪<br>తదియ ప.12.54<br>మూల రా.3.38<br>అమృ రా.9.22 ల 10.56<br>ప.వ.11.59ల 1.33<br>రా.వ.2.4 ల 3.38 | **23** మార్గ ౧<br>ఏకాదశీ రా.8.21<br>ఉత్తరాభాద్ర సా.5.25<br>అమృ 12.54 ల 2.24<br>రా.వ.4.43 ల 6.14 | **30** ౮<br>తదియ ప.2.7<br>ఆర్ద్ర ప.3.32<br>అమృ ఉ.6.46 వరకు<br>రా.వ.4.18 ల 6.00 | **7** ౧౫<br>దశమి రా.2.42<br>హస్త పూర్తి<br>అమృ రా.12.48 ల 2.33<br>ప.వ. 2.20 ల 4.5 | |
| **FRI**<br>భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **17** ౨౫<br>చవితి ప.11.31<br>పూర్వాషాఢ రా.2.37<br>అమృ రా.10.0 ల 11.32<br>ప.వ.12.49 ల 2.21 | **24** ౨<br>ద్వాదశీ సా.6.19<br>రేవతి సా.4.3<br>అమృ ప.1.46 ల 3.17<br>వర్జ్యము లేదు | కార్తీక బహుళ **1** ౯<br>చవితి ప.3.7<br>పునర్వసు సా.5.6<br>అమృ ప.2.31 ల 4.13<br>రా.వ.1.45 ల 3.28 | **8** ౧౬<br>ఏకాదశీ రా.4.12<br>హస్త ఉ.7.22<br>అమృ రా.2.20 ల 4.3<br>ప.వ.3.59 ల 5.42 | |
| **SAT**<br>స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **18** ౨౬<br>పంచమి ప.9.49<br>ఉత్తరాషాఢ రా.1.24<br>అమృ రా.7.18 ల 8.49<br>ప.వ. 10.12 ల 11.43<br>తె.వ.5.8 ల 6.38 | **25** ౩<br>త్రయోదశీ సా.4.35<br>అశ్విని ప.2.57<br>అమృ ఉ.8.5 ల 9.36<br>ప.వ.11.8 ల 12.39<br>రా.వ.12.14 ల 1.47 | **2** ౧౦<br>పంచమి సా.4.33<br>పుష్యమి రా.7.4<br>అమృ ప.12.7 ల 1.51<br>వర్జ్యము లేదు | **9** ౧౭<br>ద్వాదశీ తె.5.18<br>చిత్ర ప.9.15<br>అమృ రా.1.20 ల 3.2<br>ప.వ.3.10ల 4.52 |  |




శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

హేమంత ఋతువు **మార్గశిర మాసము**

# DECEMBER-JANUARY

**పండుగలు**

**డిసెంబరు**
13 పోలిస్వర్గం
16 ధనుస్సంక్రమణం రా. 12.31 (మూలకార్తె) ధనుర్మాస ఆరంభం
17 వివాహ పంచమి
18 సుబ్రహ్మణ్యషష్ఠి
20 కాలభైరవాష్టమి
23 ముక్కోటి (వైకుంఠ) ఏకాదశీ గీతా జయంతి
24 అనంగ త్రయోదశి హనుమద్వ్రతం
25 క్రిస్టమస్
26 శ్రీదత్తాత్రేయ జయంతి కోరల పూర్ణిమ
30 సంకటహార చతుర్థి

**జనవరి**
1 ఆంగ్ల సంవత్సరాది
4 అనఘాష్టమి
7 సర్వ ఏకాదశీ
10 మాస శివరాత్రి
11 సర్వ అమావాస్య

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN** భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | (పండుగలు) | **17** ౨౫<br>పంచమి రా.8.48<br>శ్రవణం ఉ.8.7<br>అమృ రా.8.49 ల 10.19<br>ప.వ. 11.51 ల 1.21 | **24** ౨<br>ద్వాదశీ ఉ.6.34 త్రయోదశీ తె.5.30 కృత్తిక రా.9.44<br>అమృ రా.7.21 ల 8.55<br>ఉ.వ. 9.56 ల 11.30 | **31** ౯<br>చవితి ప.10.11<br>మఘ పూర్తి<br>అమృ తె.4.36 ల 6.22<br>సా.వ. 5.59ల 7.45 | **7** ౧౬<br>ఏకాదశీ రా.9.24<br>విశాఖ రా.7.27<br>అమృ ప.10.15 ల 11.55<br>రా.వ. 11.31 ల 1.09 |
| **MON** ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | | **18** ౨౬<br>షష్ఠి సా.6.28 ధనిష్ఠ ఉ.6.33<br>శతభిషం తె.4.53<br>అమృ రా.10.10ల 11.40<br>వ.వ.1.14 ల 2.44 | **25** ౩<br>చతుర్దశీ తె.4.58 రోహిణిరా.9.41<br>అమృ రా.6.28 ల 8.4<br>ప.వ.1.41 ల 3.17<br>రా.వ. 3.23 ల 5.1 | 2024 January **1** ౧౦<br>పంచమి ప.12.18<br>మఘ ఉ.7.17<br>అమృ రా.2.48 ల 4.35<br>సా.వ. 4.09 ల 5.56 | **8** ౧౭<br>ద్వాదశీ రా.9.16<br>అనూరాధ రా.7.57<br>అమృ ఉ.9.19 ల 10.57<br>రా.వ. 1.34 ల 3.10 |
| **TUE** భౌమ (మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | | **19** ౨౭<br>సప్తమి సా.4.6<br>పూర్వాభాద్ర రా.3.12<br>అమృ రా.7.44 ల 9.13<br>ప.వ. 10.49 ల 12.18 | ○ **26** ౪<br>m పూర్ణిమ తె.5.4<br>మృగశిర రా.10.11<br>అమృ ప.1.11 ల 2.49<br>వర్జ్యము లేదు | **2** ౧౧<br>షష్ఠి ప.2.30<br>పూ.ఫల్గుణ ప.9.55<br>అమృ తె.4.30 ల 6.16<br>సా.వ. 5.53 ల 7.39 | **9** ౧౮<br>త్రయోదశీ రా.8.45<br>జ్యేష్ఠ రా.8.4<br>అమృ ప.11.13 ల 12.49<br>రా.వ. 3.55 ల 5.30 |
| **WED** సౌమ్య (బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | మార్గశిర శుక్ల **13** ౨౧<br>పాడ్యమి తె.4.16<br>జ్యేష్ఠ ప.12.1<br>అమృ తె.5.15 ల<br>రా.వ.7.51 ల 9.25 | **20** ౨౮<br>అష్టమి ప.1.47<br>ఉత్తరాభాద్ర రా.1.36<br>అమృ రా.9.7 ల 10.37<br>ప.వ. 12.9 ల 1.39 | **27** ౫<br>బ.పాడ్యమి తె.5.33<br>ఆర్ద్ర రా.11.5<br>అమృ ప.12.42 ల 2.22<br>ఉ.వ. 6.54 ల 8.33 | **3** ౧౨<br>సప్తమి సా.4.35<br>ఉ.ఫల్గుణ ప.12.29<br>అమృతం లేదు<br>రా.వ. 9.41 ల 11.27 | **10** ౧౯<br>చతుర్దశీ రా.7.43<br>మూల రా.7.40<br>అమృ ప.1.21 ల 2.56<br>రా.వ. 6.04 ల 7.39<br>తె.వ. 4.57 ల 6.30 |
| **THU** బృహస్పతి (గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | **14** ౨౨<br>విదియ రా.2.51<br>మూల ప.11.33<br>అమృ ఉ.6.49 వరకు<br>ఉ.వ. 9.57ల 11.31<br>రా.వ.8.48 ల 10.20 | **21** ౨౯<br>నవమి ప.11.37<br>రేవతి రా.12.11<br>అమృ రా.9.54 ల 11.24<br>ప.వ.12.52 ల 2.23 | **28** ౬<br>విదియ పూర్తి<br>పునర్వసు రా.12.34<br>అమృ రా.9.59 ల 11.41<br>ప.వ. 11.48 ల 1.30 | **4** ౧౩<br>అష్టమి సా.6.26<br>హస్త ప.2.49<br>అమృ ఉ.8.13 ల 9.59<br>రా.వ. 11.28 ల 1.12 | ● **11** ౨౦<br>అమావాస్య సా.6.18<br>పూర్వాషాఢ సా.6.54<br>అమృ ప.2.14 ల 3.47<br>రా.వ.2.31 ల 4.02 |
| **FRI** భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **15** ౨౩<br>తదియ రా.1.4<br>పూర్వాషాఢ ప.10.41<br>అమృ ఉ.6.3 ల 7.35<br>పునరమృ రా.3.24 ల 4.56<br>రా.వ. 6.17 ల 7.48 | **22** ౩౦<br>దశమి ప.9.39<br>అశ్విని రా.11.3<br>అమృ సా.4.10ల 5.41<br>రా.వ.7.13 ల 8.44 | **29** ౭<br>విదియ ఉ.6.47<br>పుష్యమి రా.2.25<br>అమృ రా.7.31 ల 9.14<br>ఉ.వ.9.11ల 10.54 | **5** ౧౪<br>నవమి రా.7.56<br>చిత్ర సా.4.49<br>అమృ ఉ.9.52 ల 11.36<br>రా.వ.10.46 ల 12.28 |  |
| **SAT** స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **16** ౨౪<br>చవితి రా.11.0<br>ఉత్తరాషాఢ ప.9.30<br>అమృ రా.10.17 ల 11.48<br>ప.వ. 1.15 ల 2.46 | **23** పుష్య ౧<br>ఏకాదశీ ఉ.7.56<br>భరణి రా.10.10<br>అమృ సా.5.32 ల 7.4<br>ఉ.వ.8.17ల 9.50 | **30** ౮<br>తదియ ఉ.8.16<br>ఆశ్రేష తె.4.43<br>అమృ రా.2.57 ల 4.43<br>సా.వ. 4.26 ల 6.11 | **6** ౧౫<br>దశమి రా.8.54<br>స్వాతి సా.6.22<br>అమృ ఉ.8.59 ల 10.41<br>రా.వ.12.13ల 1.53 | |

## గురు వాక్యం


భావనలో మనం ప్రపంచాన్ని తగలబెట్టేయచ్చు,
ఆలా కాకుండా భావన ద్వారా మనలో వున్న
మలినాలని తగలబెట్టుకుందాం.
Srividya Learning Centre
- గురు కరుణామయ

అధౌ బ్రహ్మా మధ్యే విష్ణుర్, అంతే దేవ సదా శివ,
మూర్తి త్రయ స్వరూపాయ, దత్తాత్రేయ నమోస్తుతే.



guruvaani

**Srividya Learning Centre**
#69, 6th Cross Street,
Girinagar Phase I, Bengaluru,
KA 560085, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org

Guruvaani is a Digital monthly newsletter published in English & Telugu by Srividya Learning Centre.